8న సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 'రాష్ట్రాన్ని రక్షించండి... దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో సెప్టెంబరు 8వ తిరుపతిలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ శ్రీకాళహస్తి మండలం కార్యదర్శి మించల శివకుమార్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం శ్రీకాళహస్తి మండలం నారాయణపురం పంచాయతీ ముల్లపూడి గిరిజన కాలనీలో జాతా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వాలు ఉద్రిక్తతను రెచ్చగొట్టి అధికారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ధరల నియంత్రించడంలో బీజేపీ పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నారన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ బస్సు జాతా నిర్వహిస్తోందన్నారు. ముగింపు సభ తిరుపతిలో ఉంటుందన్నారు. ఈ సభకు వేలాదిగా తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్రపాకు శ్రీనివాసులు, బత్తెమ్మ, ఈశ్వరమ్మ, సంపూర్ణమ్మ, రామలక్ష్మమ్మ, కుమారి, చెంచమ్మ, లత, మోహన్, శీనయ్య పాల్గొన్నారు.

పుదిపట్ల పంచాయతీలో చెవిరెడ్డి పెళ్లి కానుక పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: ఇద్దరు ఒక్కటై సరికొత్త దాంపత్య జీవితాన్ని ఆరంభించనున్న నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సొంత నిధులతో పెళ్లి కానుకను అందించి ఆశీర్వదిస్తున్నారు. గురువారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పుదిపట్ల పంచాయతీకి చెందిన రెండు జంటలకు పెళ్లి కానుకలను తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కానుకలను వారి తల్లిదండ్రులు అందుకున్నారు. ఈ కానుకలో నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు, 2 గ్రాముల బంగారు తాళిబొట్టు, రెండు గ్రాములు వెండి కాలిమెట్లు, శ్రీవారి కల్యాణోత్సవ లడ్డు, వడ, అమ్మవారి పసుపు, కుంకుమ, పసుపుదారం వధూవరులకు పెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంపిన గ్రీటింగ్ కార్డు ఉంటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందిస్తున్న కానుకల పట్ల వధూవరులు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు. అనంతరం మోహిత్ రెడ్డికి పెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. నూతన వధూవరులు చాముండేశ్వరి, ఢిల్లీ బాబు, లావణ్య, భారతిలకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు బడి వెంకటేష్ యాదవ్, మల్లారపు శ్రీరాములు, యువజన విభాగం అధ్యక్షుడు పందిటి గోపి, పంచాయితీ అధ్యక్షుడు మల్లారపు మహేంద్ర, జన్నపాగు నాధముని, మల్లరపు నాగులు, బుజ్జి పాల్గొన్నారు.

నెల్లూరు వైద్యారోగ్య శాఖ అధికారిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నాయుడుపేట : నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్యను సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. డాక్టర్ ఎం.పెంచలయ్యతల్లి సుబ్బమ్మ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గురువారం నాయుడుపేట లోని డాక్టర్ ఎం.పెంచలయ్య నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట డాక్టర్ షేక్ ఆలీ, ఎమ్మెల్యే సంజీవయ్య యువసేన అధ్యక్షులు పొట్లపూడి రాజేష్, నాయుడుపేట పట్టణ సీఐ నరసింహారావు ఉన్నారు.

దౌర్జన్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: వీఆర్వో

విశాలాంధ్ర-చంద్రగిరి: తాను దళిత సామాజిక వర్గానికి చెందిన గ్రామ రెవెన్యూ అధికారి అనే చులకన భావంతో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.గౌష్ బాషా,ఎం.యుగంధర్ రెడ్డిలు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తన విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా అసభ్య పదజాలం తో దూషిస్తూ దౌర్జన్యానికి ప్రయత్నించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని చంద్రగిరి-1 వీఆర్వో జి.భాస్కరయ్య గురువారం సాయంత్రం సర్కిల్ ఇనెస్పెక్టర్, సబ్ ఇనెస్పెక్టర్ లకు ఫిర్యాదు చేశారు. గౌస్ బాషా, యుగంధర్ రెడ్డిలు గురువారం ఉదయం తాను విధులు నిర్వహిస్తున్న తహాశీల్దార్ కార్యాలయం చేరుకొని 'స్వర్ణముఖి నదిలో ఇసుక తరలిస్తుండగా బుధవారం మాత్రం మా ట్రాక్టర్ ను అడ్డుకున్నావు..గురువారం ఇదే స్వర్ణముఖి నదిలో యథేచ్ఛగా ఇసుక తరలి వెళుతున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నావు ఇదేమిటని తక్షణమే వెళ్లి ఆ ట్రాక్టర్లను ఆపాలని నిలదీయగా అయ్యా బుధవారం రైతుల ఫిర్యాదుల మేరకు నేను వెళ్లి అక్రమ ఇసుక తరలింపును అడ్డుకున్నాను..గురువారం ఉదయమే స్వర్ణముఖి నది వద్దకు వెళ్లి పరిశీలించి వచ్చానని అక్కడ ఇసుక ట్రాక్టర్లు ఏమీ లేనందున ఎన్నికల విధులు ముఖ్యమని భావించి ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నానని తెలిపినట్లు భాస్కరయ్య వారికి తెలిపారన్నారు. మీరేమైనా చెప్పదలిస్తే తహాశీల్దార్ కి చెప్పమని కోరగా నా మాట వినకుండా వారు అసభ్య పదజాలతో మాట్లాడుతూ తనపై దౌర్జన్యానికి ప్రయత్నించగా మా సిబ్బంది వినోద్ అడ్డుకున్నారని గౌస్ బాషా, యుగంధర్ రెడ్డిల తో తనకు ప్రాణహాని ఉందని వారి నుండి రక్షణ కల్పించాలని సహ వీఆర్వోలు నాగరాజ, నూలి వెంకన్న నాయుడు, మన స్వామి, వాసు,భాస్కర్, నాగరాజుతో కలిసి పోలీసులుకు ఫిర్యాదు చేశారు.

మండల సర్వ సభసమావేశంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నారాయణవనం : మండల కేంద్రం నారాయణవనం ఎంపీడీవో కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశంలో సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపలో మంజూరైన అభివృద్ధి పనులన్నీ , నాడు నేడు స్కూల్ రెవిన్యూవేషన్ పనులన్నీ కంప్లీట్ చేయాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ సంబంధించి మండలంలోని మిగిలిన వర్క్ లన్నీ కూడా పూర్తి చేయాలని గ్రామంలో ప్రజలకు తాగనీటి సమస్య లేకుండా చూసుకోవాలన్నారు అనంతరం ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఒక్క పథకాలను ప్రజలకు చేరవేయాలని రైతులకు కావలసిన సదుపాయాలని జగనన్న భూ రక్ష రీ సర్వే బడి ఈడు పిల్లల భవిష్యత్తు గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్క పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ ప్రజలకు కావాల్సినవన్నీ సక్రమంగా చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి . మండల కన్వీనర్ సొరకాయలు. మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి. డిసిసి డైరెక్టర్ ఊరప్ప. ఎంపీడీవో గుణశేఖర్. తహాశీల్దార్ ప్రమీల, వెటర్నరీ డాక్టర్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య శాఖ డాక్టర్ దర్శిత్, సచివాలయ సిబ్బంది, వైయస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐ చర్యలు

- తిరుపతిలో అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటు - హోటల్ నిర్వాహకులకు శిక్షణ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమలకు వచ్చే భక్తులకు నాణ్యమైన, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించే దిశగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ ఎస్ ఎస్ ఎఐ) పలు చర్యలు తీసుకోనుంది. ఎఫ్ ఎస్ ఎస్ ఎఐ ఆధ్వర్యంలో తిరుపతిలోని తాజ్ హోటల్ లో గురువారం నాడు 41వ సెంట్రల్ అడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో ధర్మారెడ్డి పిలుపు మేరకు ఎఫ్ ఎస్ ఎస్ ఎఐ అధికారులు తిరుమలను సందర్శించారు. తిరుమల లో ఆహార నాణ్యత, అన్న ప్రసాదం , లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రం, నీటి సరఫరా తదితర అంశాల నిర్వహణను మరింత మెరుగు పర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎఫ్ ఎస్ ఎస్ ఐ సిఇవో జి.కమలవర్ధనరావు , ఏపీ ఫుడ్ సేఫ్టీ కమీషనర్ జె.నివాస్ , ఇతర అధికారులు టిటిడి ఈవోతో చర్చించారు. తిరుపతి లో అత్యాధునిక ఆహార నాణ్యత టెస్టింగ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు సుముఖత ను వ్యక్తం చేశారు. అలాగే భక్తులకు ఆరోగ్యవంతమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు టిటిడి సహకారంతో హెూటళ్ల నిర్వాహకులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, టిటిడి కలిసికట్టుగా పని చేసి భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోనున్నారు. తిరుపతి వేదికగా నిర్వహించిన ఎఫ్ ఎస్ ఎస్ ఎఐ సెంట్రల్ అడ్వయిజరీ కమిటీ సమావేశం సందర్భంగా ఆ దిశగా అడుగులు వేయనున్నారు.

రెవెన్యూ గ్రామం లో రీసర్వే

విశాలాంధ్ర - వరదయ్య పాలెం : మండలంలోని కోవూరుపాడు రెవెన్యూ గ్రామం లో రీసర్వే చేసేందుకు గురువారం తహాశీల్దారు గౌరీశంకర్ రావు అధ్యక్షతన.. స్థానిక సర్పంచ్ సామర్ల సుజాతమ్మ, ఎంపీటీసీ సామర్ల భువనేశ్వరి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరుపాడు గ్రామం లో 350 ఎకరాలకు సంబంధించి రీ సర్వే చేపట్టాల్సి వుందని...శుక్రవారం నుండి క్షేత్ర స్థాయిలో సర్వే సిబ్బంది చేపట్టే సర్వే కార్యక్రమాన్ని భూమి వున్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల సర్వేయర్ రమణ, ఆర్ ఐ వేణుగోపాల్, స్థానిక వీ ఆర్ ఓ చలపతి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

- నలుగురు నిందితులు అరెస్టు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: రేణిగుంట రైల్వేస్టేషన్ లోని ప్లాట్ ఫామ్ నంబర్ 1కి పడమటి దిక్కున తనిఖీలు చేస్తుండగా గురువారం నలుగురు గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తెలిపారు. ఈ విషయమై గురువారం సాయంత్రం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు స్మగ్లర్లను గుర్తించి, తిరుపతి రూరల్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో ఏ-1 వ్యక్తి అయిన లేపాక్షి బాబా ఫక్రుద్దీన్ గంజాయి ముఠాకు ప్రధాన సూత్రధారి, ఇతని పై గతంలో 5 కేసులు ఉన్నాయని ఎస్పీ వెల్లడించారు. ఇదే ముఠాలోని ఏ-4, ఏ-1 తండ్రీ కొడుకులని చెప్పారు. ముద్దాయిలందరూ తిరుపతిలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ, గంజాయి వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఠా సభ్యులు అందరిపై పీడీ యాక్టు నమోదు చేసి, గంజాయి షీట్లు ఓపెన్ చేస్తాం అని వివరించారు. ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి ముంబైకు తరలిస్తుండగా రేణిగుంట లో పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. సుమారు 4.85 లక్షల రూపాయల విలువ గల 54 కిలోల బరువు ఉన్న 27 ప్యాకెట్ల గంజాయి, 3 సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. అరెస్ట్ యిన నిందితులు లేపాక్షి బాబా ఫక్రుద్దీన్ (53), వినాయక నగర్, తుడా ఆఫీస్, తిరుపతి, అలిమిశెట్టి రాధిక (39) ఎస్సీ కాలనీ, గొట్లూర్, ధర్మవరం, అనంతపురం జిల్లా, ఎస్.షారిభా (40), తలారి వీధి, విజయపురం గ్రామం మండలం, చిత్తూరు జిల్లా, లేపాక్షి మహమ్మద్ ఆరిఫ్, (21) వినాయక నగర్ లు ఉన్నారని ఎస్పీ ప్రకటించారు.

పల్లెల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పల్లెల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. 'మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన ఏర్పేడు మండలం పాగాలి పంచాయతీ కుమ్మరిమిట్టలో పర్యటించారు. కుమ్మరిమిట్ట వాసులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పల్లెల్లో అభివృద్ధి పడకేసిందన్నారు. పల్లెల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి ఆ తరువాత ఏమీ చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదంలో సుందరీకరణ: టిడిపి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తి పట్టణానికి పడమటి దిక్కున ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న పవిత్ర సువర్ణముఖి నదికి పడమర వైపున సుందరీకరణ పేరుతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను అర్థాంతరంగా విడిచిపెట్టడం వలన అటువైపు వెళ్ళే వారు అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని శ్రీకాళహస్తి పట్టణ టీడీపీ నాయకులు ఆరోపించారు.సుమారు పది కోట్ల రూపాయలకు పైగా అంచనా వ్యయంతో అట్టహాసంగా ప్రారంభించిన సువర్ణముఖి నది సుందరీకరణ పనులు కాస్తా ప్రమాదాలకు కారణమవుతుంటే అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమైన విషయం అని టీడీపీ నాయకులు ఆరోపించారు.అటు పురపాలక శాఖ, తుడా, పోలీసు శాఖ కానీ, ఇటు ఇరిగేషన్ శాఖ వారు గానీ ప్రమాదకరంగా మారిన అసంపూర్తి నిర్మాణాల వద్ద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం అత్యంత బాధ్యతారాహిత్య చర్యగా తెలుగుదేశం పార్టీ నాయకులు అభివర్ణించారు.ప్రైవేటు సెక్యూరిటీగా విధులు నిర్వహించే ఒక వ్యక్తి సాయంత్రం వేళ సేద తీరడానికి సువర్ణముఖి నదికి పడమర వైపున నిర్మిస్తున్న కరకట్ట అంచులో కూర్చొని ఉండగా ప్రమాదవశాత్తూ జారి నదిలో పడిపోయి స్వల్పంగా గాయపడిన సంఘటన ఇటీవల కాలంలో జరగడం అటువైపు వెళ్ళే వారికి భయాందోళనలకు గురి చేస్తోందని టీడీపీ నాయకులు ఆరోపించారు.కరకట్ట వెంబడి కనీస రక్షణ చర్యలు చేపట్టకపోవడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకుండా ప్రజలను ప్రమాదకర పరిస్థితుల్లో నెట్టేస్తున్న అధికారులు తమ తీరు మార్చుకొని వెంటనే కరకట్ట పై రక్షణ చర్యలు చేపట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.అట్టహాసంగా ప్రారంభించిన సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని దూరం చేయమని అధికార యంత్రాంగాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.కరకట్ట వెంబడి రాత్రి వేళల్లో సరైన లైటింగ్ సదుపాయాలు లేకపోవడం వలన ఆకతాయిల ఆగడాలు శృతి మించుతున్న విషయాన్ని స్థానికులు తెలుగుదేశం పార్టీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కరకట్ట వెంబడి నడిచే పాదచారులకు మరియు వాహన దారులకు ఆకతాయిల నుండి ఇబ్బందులు ఎదురు కాకుండా తగిన గస్తీ ఏర్పాట్లు చేయాలని పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి సభ్యులు మిన్నల్ రవి, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు యం.సుబ్బయ్య, రైతు విభాగం తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ, శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, టీడీపీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, తెలుగు యువత రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ కె.వి.ప్రతాప్, బిసి తిరుపతి పార్లమెంటు నాయకులు భాస్కర్ గౌడ్, మోహన్, భాస్కర్ ముదిరాజ్, దొరబాబు, ఎన్ బి కె అభిమాన సంఘం, రాష్ట్ర కార్యదర్శి ఆర్ముగం, మురళి, మణికంఠ, జిలానీ, వంశీకృష్ణ పాల్గొన్నారు.

టీడీపీ మహిళా మేనిఫెస్టోపై మహిళలకు అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మహిళల భద్రతకే మహాశక్తి పథకాన్ని తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిందని, టిడిపి మిని మేనిఫెస్టోపై టిడిపి నాయకులు గురువారం విస్తృత ప్రచారం చేపట్టారు. ఏర్పేడు మండలం, నచ్చనేరి, పంగూరులలో నారా చంద్రబాబు నాయుడు మహాశక్తి మేనిఫెస్టోలో మహిళలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి టీడీపీ ఆదేశానుసారం మహిళ మహాశక్తి కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మిని మేనిఫెస్టో కరపత్రా లను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. మహిళలకు చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిపెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ మహిళలు చంద్రబాబు ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని చంద్రాబాబుతోనే మహిళల అభివృద్ధి జరుగుతుందన్నారు. మహాశక్తి పథకాల ద్వారా ఆడపడుచుల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే మహిళలతో పాటు జనానికి భరోసా, భద్రత ఉంటుందని తెలిపారు. మహిళలను చైతన్యపరిచి వారి పురోభివృద్ధికి పాటుపడింది తెలుగుదేశం పార్టీయేనని చెప్పారు. నాగంపల్లి గ్రామంలో పార్టీ నాయకులు యువత కలిసి రాష్ట్ర కార్యదర్శి గురవారెడ్డిని పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి రెడ్డివారి గురవారెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, మండల మహిళా అధ్యక్షులు హంస, పార్టీ నాయకులు, మండల బీసీ అధ్యక్షులు మునయ్య, ఎక్స్ సర్పంచ్ జై చంద్రా రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, ఎక్స్ సర్పంచ్ బట్ట కృష్ణయ్య, సుబ్రమణ్యం రెడ్డి, గోపాల్ రెడ్డి, సుధాకర్, రమణ, వెంకమ్మ నాయుడు, పార్టీ నాయకులు దొరై రాజు రెడ్డి, గుణ యాదవ్, ప్రభాకర్, ముని రాజా యాదవ్, మనీ యాదవ్, మహిళా నాయకులు సుమతి, సుజాత, సునందమ్మ, అమరావతి, సింధు, రత్నమ్మ, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'గడప గడపకు'లో సంక్షేమం.. సంతోషం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :గడప గడపలో సంక్షేమం వెలుగులు నిండుకున్నాయి.. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందిన లబ్ధి దారుల ముఖాలు సంతోషం కనపడుతోంది.. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు చేసిన అభివృద్ధి స్వాగతం పలుకుతోంది.. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నామంటూ మహిళలు ఒట్టేసి చెబుతుండటం పట్ల చెవిరెడ్డి లక్ష్మీ ఆనందాన్ని వ్యక్తం చేశారు.తిరుపతి రూరల్ మండలం రామానుజపల్లి పంచాయతీలో గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ గడప గపడకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపలో మహిళలు ఆమెకు హారతులు పట్టి స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు అందడంతో పాటు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన సేవాకార్యక్రమాలకు ఆ కుటుంబానికి ఎంతో రుణపడి ఉన్నామని,అడగకుండానే అన్నీ చేస్తున్న చెవిరెడ్డి పాలనలో తమకు ఏలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. గ్రామంలో జరుగుతున్న అభివ్రుద్ధి పనులను వంద శాతం పూర్తి చేసి ఎవ్వరికీ ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని గ్రామస్తులకు చెవిరెడ్డి లక్ష్మీ హామీ ఇచ్చారు.అంతకు ముందు గ్రామ శివార్లలోకి చేరుకున్న గ్రామస్తులు పూలపై నడపించుకుని గ్రామ దేవత ఆలయం వరకు తీసుకువెళ్లారు.అనంతరం గ్రామదేవతలకు పూజలు చేసి ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమం,అభివృద్ధి పనుల జాబితాలను అందజేశారు. తుడా ఛైర్మన్ గా మోహిత్ రెడ్డి గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనులే ఆయనకు ఎమ్మెల్యేగా గెలిచేందుకు అవకాశం కల్పిస్తాయని పలువురు గ్రామ పెద్దలు తమ మనస్సులోని మాటలను బయటకు చెప్పటంతో చెవిరెడ్డి లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.

లక్షాధికారులను చేయడానికే మహిళ ఖాతాలో సంక్షేమ లబ్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు : కుటుంబంలో పిల్లల ఆలనా పాలన చూస్తున్న మహిళలను లక్షాధికారులను చేయడానికె రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఖాతాలోనే వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని జమ చేస్తున్నట్టు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. గురువారం మండల పరిధిలోని ఇరుగుళం పంచాయతీ గొల్లపాలెం,మల్లవారిపాలెం పడమర గ్రామాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధ్యక్షతన, గ్రామ సర్పంచులు శేఖర్, నీరజ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ ఏఎంసీ చైర్మన్ బాలాజీ రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సరవన,సర్పంచులు రవి రెడ్డి,రూబెన్,గోవిందస్వామి, మండల పరిషత్ సభ్యులు మస్తానమ్మ, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, సురుటపల్లి ఆలయ సభ్యులు మునివేలు, ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంగం సభ్యులు గోవిందస్వామి,వైఎస్ఆర్సిపి నాయకులు రమణ, సన్నాసయ్య,టెంకాయ కిష్టయ్య,శ్రీధర్ రెడ్డి,అజిత్ కుమార్ , సురేందర్ రెడ్డి, పచ్చేంద్ర యాదవ్,సురేష్ కుమార్,ఉమాశంకర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,కిషోర్ రెడ్డి,రాజేష్,తహసిల్దార్ షేక్ జరీన, శ్రీసిటీ ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి,ఎంఈఓ రవి,ఉపాధి ఏ పీఓ కృష్ణయ్య, పంచాయతీ సెక్రటరీ ప్రకాష్,వీఆర్వో నీరీష్ కుమార్,ఆర్డబ్ల్యుఎస్ ఇన్చార్జి ఏఈ భానుప్రకాష్, విద్యుత్ శాఖ ఏఈ వెంకటసుబ్బయ్య,ఉపాధి ఏపీఎం స్వర్ణలత పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి కాపాడండి..

- లేకుంటే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటాం
- ఓ కుటుంబం ఆవేదన

విశాలాంధ్ర - రామచంద్రాపురం: భూకబ్జాదారుల నుండి కాపాడాలంటూ ఓ కుటుంబం విలేకర్లను ఆశ్రయించింది. తమకు న్యాయం చేయలంటూ రామచంద్రాపురం మండలం రామాపురం పంచాయతీ రెడ్డి నగర్ కు చెందిన చిట్టిబాబు, ప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు గురువారం మీడియా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు చిట్టిబాబు మీడియాతో మాట్లాడుతూ రామాపురం పంచాయతీ రెడ్డి నగర్ లో 104 సర్వే నెంబర్ లో 7 ఎకరాల భూమి తమకు వారసత్వంగా వచ్చిందని చెప్పారు. తిరుపతికి చెందిన గిరిధర్ రెడ్డికి తమ చిన్నాన్న లు ఇద్దరు తమ వాటలో భాగంగా 2008లో 2.40 ఎకరాలు విక్రయించగా మిగిలిన 4 ఎకరాల భూమి తండ్రి వారసత్వంగా తమకు వచ్చిందన్నారు. వారి దగ్గర భూమికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోయినా పదేళ్లుగా దౌర్జన్యంగా తమ భూమి మొత్తాన్ని కబ్జా చేసి తమను చిత్ర హింసలకు గురుచేస్తున్నారని ఆరోపించారు. తాము కోర్టును ఆశ్రయించగా ఆ భూవివాదం కేసు కోర్టులో నడుస్తోందని చెప్పారు. ఈ కేసు విషయంగా తమ భూమిలో నోటీస్ బోర్డు ఏర్పాటు చేయడంతో వై.గిరిధర్ రెడ్డి, అతడి భార్య లావణ్యమ్మలు కలిసి రౌడీలను పెట్టించి బోర్డు పీకేశారని ఆరోపించారు. కోర్టు నిబంధనలు ధిక్కరించడంతో తాము పోలీసులను ఆశ్రయించగా పోలీసు ఉన్నతాధికారులు ఒత్తిడితో రామచంద్రాపురం పోలీసులు కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. తమను కబ్జాదారుల నుండి కాపాడి న్యాయం చేయకపోతే తమ కుటుంబం మొత్తం మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకోవడమే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులుగా బాలసుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) అధ్యక్షులుగా కె.బాల సుబ్రహ్మణ్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొట్టంబేడులో గురువారం ఎంఆర్పీఎస్ సన్నాహక సభ ఇర్ల రాజా మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సన్నాహక సభకు ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా ఇన్చార్జి మంద పెంచలయ్య మాదిగ, తిరుపతి జిల్లా కో-ఇన్చార్జి వెంబడి రాధాకృష్ణ మాదిగ, ఎంఎస్పీ తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమర్నాథ్ వడ్డెర, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ హాజరయ్యారు. త్వరలో హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని వారు కోరారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలి రావాలన్నారు. అనంతరం తొట్టంబేడు మండల కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు వెంకట ముని మాదిగ, యతీశ్, ఈశ్వర్, బాలరాజు, మోహన్, చిన్న మధు, కుమార్, మురళి, ఉదయ్ పాల్గొన్నారు.

చంద్రయాన్ విజయవంతం పై జనసేన సంబరాలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఇస్రో శాస్త్రవేత్తలు చేపట్టిన ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంగా తిరుపతిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈమేరకు తిరుపతి జనసేన పార్టీ ఇన్ చార్జ్ కిరణ్ రాయల్ ఆధ్వర్యంలో యువత టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తల మేథస్సు, కృషిని ప్రశంసించారు. దేశానికే గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, కొండ రాజమోహన్, సుభాషిణి, చందన, దుర్గ, రమేష్, గుట్టా నాగరాజు, రాజేష్ ఆచారి, మనోజ్, సుమన్ బాబు, హేమంత్, బాలాజీ, రమేష్, బలరాం, పురుషోత్తం, హిమవంత్, సాయి దేవ్, ఆది కేశవులు, సాయి, బాలు పాల్గొన్నారు.

నల్లగంగమ్మ వెండి కవచం కోసం విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం బహుదూర్ పేట తెట్టు వద్ద వెలిసిన నల్లగంగమ్మ అమ్మవారికి వెండి కవచం కోసం కాయం సుబ్బరామిరెడ్డి, పూల రామకృష్ణారెడ్డి, మైనంపాటి దయాకర్, పోలూరు గోపాల్ అనే వారు గురువారం రూ.80,116 విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కంతా రమేష్ ఈ విరాళం స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు విరాళం అందజేసిన దాతలకు తీర్థ ప్రసాదాలను దయచేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, అనిల్, పూజారి గుణ, కుప్పయ్య పాల్గొన్నారు.

96 శాతం ఓటర్ల జాబితాపై ఇంటింట సర్వే పూర్తి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గంలో ఓటర్ల జాబితా పై ఇంటింటా సర్వే ప్రక్రియ 96.53 శాంతం పూర్తయినట్లు డిప్యూటీ కలెక్టర్,ఓటర్ల నమోదు ప్రత్యేక అధికారి శ్రీనివాసులు తెలిపారు.గురువారం సత్యవేడు రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ షేక్ జరీనా ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా సర్వేపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా 279 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సవరణ కార్యక్రమం పారదర్శకంగా చేపట్టామన్నారు.279 మంది బిఎల్వోలు, 26 మంది సూపర్వైజర్లతో 96 శాతం ఓట్ల పరిశీలన పూర్తి చేసి ఆన్లైను చేసినట్లు ఆయన వివరించారు. మిగిలిన మూడు శాతంను ఆఫ్ లైన్ ద్వారా పూర్తి చేశామన్నారు. నియోజకవ ర్గంలోని ఏడు మండలాల్లో మొత్తం 2,06,212 మంది ఓటర్లు ఉండగా ఆగస్టు 21 నాటికీ 1,99,052 ఓటర్లను ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించామన్నారు. కాగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం -6 కు 1941 దరఖాస్తులు,ఓట్ల తొలగింపు కోసం ఫారం-7 కు 4209, చిరునామా, ఫోటో మార్పులు కోసం ఫారం -8కు 7267 దరఖాస్తులు అందినట్లు ఆయన వివరించారు.ఈ నేపథ్యంలో ఓటర్ల సవరణ ప్రక్రియను కొన్నిచోట్ల బి ఎల్వోలు పారదర్శకంగా నిర్వహించలేదని బిజెపి సీనియర్ నాయకుడు బందారు మోహన్ బాబు ఆరోపించారు.ఇందుకు సత్యవేడు పంచాయతీ 11వ వార్డులో బీఎల్ఓలు అసలు ఇళ్ళకే వెళ్లకుండా సర్వే పూర్తి చేశారని డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.అయితే దీనిపై డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు స్పందిస్తూ ఇంటింటికి వెళ్లి ఓటర్లు జాబితా పరిశీలన చేసేటప్పుడు సంబంధిత యాజమాని సంతకం తప్పనిసరిగా బిఎల్వో లు తీసుకోవాలని,అలా లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దారు షేక్ జరీనాకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, డీ, సీపీఎం నాయకులు రమేష్,అరుణాచలం, రెవెన్యూ డిటి చంద్రబాబు, డేటా ఎంట్రీ ఆపరేటర్ సుధ పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ పై ఫిర్యాదు

విశాలాంధ్ర-కోట : కోట మండలం కుక్కపాడు పంచాయతీ సూరిశెట్టిపాలెం గ్రామంలో మునీశ్వరమ్మ అనే మహిళకు చెందిన 32 గ్రాములు బంగారు గొలుసును చోరీ చేశారని గురువారం ఆమె భర్త సెలవరాజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుని కథనం మేరకు మునీశ్వరమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో మంచంపై ఉంది ఈ క్రమంలోనే ఆమె మెడలోని గొలుసును ఎవరో చోరీ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.దీనిపై సమగ్ర విచారణ జరిపి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ పుల్లారావు తెలిపారు.

ప్రతి ఇంటికీ జగనన్న సంక్షేమ పథకాలు: నేదురుమల్లి

విశాలాంధ్ర -బాలాయపల్లి : ప్రతి ఇంటికీ జగనన్న సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క వైసీపీ ప్రభుత్వానికే చెల్లిందని వెంకటగిరి వైసీపీ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం, గురువారం మండలం లోని జయంపు గ్రామం లో ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, జయంపు పి ఏ సి ఎస్ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప కు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటిఇంటికి తిరిగి నవరత్నాలు పత్రాలను పంపిణీ చేశారు. జయంపు ఎస్ సి కాలనీ లో మహిళలు అయ్యా మీ నాయన నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హయాంలో వేసిన రోడ్లు, అభివృద్ధి తప్ప ఇప్పటివరకు మరెవ్వరూ తమను పట్టించుకోలేదని తమకు సీసీ రోడ్లు నిర్మించాలని, మురుగు కాలువలు నిర్మించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన స్థానిక నాయకులు సమన్వయం తో నిర్మిస్తామని హామీ ఇచ్చారు.ఎస్ సి కాలనీ కి చెందిన మోర రాజేశ్వరమ్మ 'ఆనం రామనారాయణ రెడ్డి దురుద్దేశం తో అప్పుడు మండలం లో పెత్తనం చేస్తున్న కొందరి మాటలు విని ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న తన పొలంలో నిమ్మచెట్లు తొలగించా రని ఫిర్యాదు చేసింది. ఆమెకు అర్హత ఉంటే సత్వరం న్యాయం చేయాలని తహాశీల్దార్ శ్రీనివాసు లు ను ఆదేశించారు.గిరిజన కాలనీ లో జగనన్న ఇళ్ళు ఇప్పించాలని పలువురు గిరిజనులు కోరగా మీరు సెప్టెంబర్ లో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. హరిజన వాడ లో సమస్యలపై అంబేద్కర్ యువజన సంఘము సభ్యులు సమస్యల ను విన్నవిస్తూ మాకు సీసీ రోడ్లు మురుగు కాలువలు నిర్మిస్తే తాము మళ్లీ మీ వెనుకే ఉండి గెలిపించుకుంటామని తెలుపగా కార్తీక్ రెడ్డి కి నేను అండగా ఉండి మీ సమస్యలు ను పరిష్కరిస్తామని తెలిపారు. గిరిజన కాలనీలో 50 మందికి సి జె ఎఫ్ ఎస్ పట్టాలు గత 20సంవత్సరాలు క్రితం ఇచ్చారని అప్పటి నుండి సాగు చేసుకుంటున్నామని అయితే 2018 లో టీడీపీ ప్రభుత్వం సొసైటీ లు రద్దు చేసి అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేస్తామన్నారని కానీ చివరికి ఆ భూమి అటవి భూమి గా నమోదు అయ్యిందని పట్టాలు ఇవ్వలేదని ఆ భూమి లో మామిడి చెట్లు కష్టపడి పెంచుకున్నామని ఇప్పుడు వాటికీ పట్టాలు ఇవ్వకపోతే ఆత్మ హత్య లే శరణ్యమని తెలుపగా స్పందించిన ఆయన 50మంది కి పట్టాలు మంజూరు చేసే బాధ్యత తనదని వారికి హామీ ఇచ్చారు. పిగిలాం ఎస్ టి కాలనీలో గత 20సంవత్సరాలు గా పూరి గుడిసెలు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న తమకు విద్యుత్, పక్కా ఇళ్ళు, అంతర్గత రోడ్లు కావాలని 20 కుటుంబాల గిరిజన కుటుంబాలు కోరగా అందుకు స్పందించిన ఆయన మీరు నివసిస్తున్నది అటవీ భూమి అని అందువల్ల ఎలాంటి ప్రభుత్వ అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని త్వరలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ సమస్య ను తీసుకొని పోయి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రవీంద్ర బాబు, వి వో పి ఆర్ డి మోహన్ రాజు,వ్యవసాయ అధికారి శిరీష, ఏ ఈ,హౌసింగ్ ఏ ఈ మనపాటి రవీంద్ర, వర్క్ ఇన్స్పెక్టర్ పెంచలయ్య, ఏ పి ఓ మృత్యుంజయ వైసీపీ నాయకులు రాయి దేవికా చౌదరి,కాటూరు తులసి రెడ్డి, పల్లంటి రాంబాబు, కోటంబెడు వెంకటరమణ రెడ్డి, సర్వేపల్లి సురేష్, ఎస్ కే హస్సన్, గుర్రం రామ్మూర్తి, మల్లెల వెంకటేశ్వర్లు, పై ఆవుల రాజగోపాల్, కొత్తపాలెం గోపాల్ మండల అధికారులు పాల్గొన్నారు

నేడు తిరుచానూరులో వరలక్ష్మీ వ్రతం

- ఏర్పాట్ల పై సమీక్షలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మాం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం (నేడు) నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. ఏర్పాట్లపై తిరుచానూరులోని ఆస్థానమండపంలో గురువారం జేఈవో శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆస్థానమండపంలో వరలక్ష్మీ వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారు నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు చెప్పారు. 500 మంది గృహస్తులు నేరుగా టిక్కెట్లు కొనుగోలు చేసి ఆస్థాన మండపంలో పాల్గొంటారని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 778 మంది గృహస్తులు వర్చువల్ సేవా టికెట్లు బుక్ చేసుకున్నట్లు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మరింత మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని జేఈవో అధికారులకు సూచించారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేయాలని, అన్నప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు పంపిణీ చేసేందుకు కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, గాజులు సిద్ధంగా ఉంచుకోవాలని, భజన బృందాలను ఏర్పాటుచేయాలని హిందూ ధర్మప్రచార పరిషత్ అధికారులను ఆదేశించారు. అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, ఇతర ప్రాంతాల్లో ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుద్దీ పాలంకరణ చేపట్టాలని సూచించారు.వరలక్ష్మీ వ్రతాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారాలు అందించేందుకు వీలుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

జగన్ మోహన్ రెడ్డి ని కలసిన నవీన్ కుమార్

విశాలాంధ్ర - సోమల : చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ గా నియమించిన పుంగనూరు కు చెందిన నవీన్ కుమార్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కలసే అవకాశం కల్పించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈసందర్భంగా నవీన్ జిల్లా సోషియల్ మీడియా భాధ్యతలు చేపట్టిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయిలో సోషియల్ మీడియా ప్రస్తుతం రెండో స్థానంలో నిలిచింది. ఈ మారు మొదటి స్థానాన్ని చేరుకోవడానికి కృషి చేస్తానని తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో జగనన్న సీఎం కావాలి: వైసీపీ

విశాలాంధ్ర -పుంగనూరు: 2024 ఎన్నికల్లో జగనన్న మళ్లీ సీఎం కావా లని రాష్ట్ర వైసీపీ యువ నాయకుడు జిలాని బాష మార్కాపురం నుండి ఇచ్ఛాపురం వరకు 4200 కిలోమీటర్ల వరకు చేపట్టిన యువత స్వరాభివితే ప్రజా సంక్షేమ యాత్ర గురువారం పుంగనూరుకు చేరుకుంది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం , మున్సిపల్ చైర్మన్ హలీం బాష ఈ యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హలీం బాష మాట్లాడుతూ ఒక మైనార్టీ యువకుడు జిల్లాని బాష రాష్ట్రంలో జగనన్న పాలన ఉంటేనే ప్రజలకు సంక్షేమం అందుతుందని భావించి ఈ యాత్ర మొదలుపెట్టారన్నారు. మార్కా పురం నుండి ఇచ్ఛాపురం వరకు ఈ యాత్ర ద్వారా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజల జీవితాలు బాగుండాలంటే రాష్ట్రంలో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాలని వాడ వాడలా ప్రచారం చేస్తామన్నారు. ఒక యువకుడు తన వ్యక్తిగత పనులన్నీ వదులుకొని రాష్ట్ర భవిష్యత్తు కోసం ఇలా యాత్ర చేపట్టడం చాలా సంతోషమన్నారు. ఇదే రీతిలో వైసీపీ యువకులంతా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండవీటి నటరాజ, ఎండి అమ్ము, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పలమనేరు: జాతీయ మెగాలో అదాలత్ ను విజయవంతం చేయాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ శ్రీనివాసరావు స్థానిక సబ్ కోర్టులో జరిగిన న్యాయవాదులు పోలీస్ అధికారుల సమా వేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన జరగబోయే జాతీయ మెగాలోక్ అదాలత్ లో కక్ష దారులు వారి కేసులను పరిష్కరించు కోవాలన్నారు. ఇరుపార్టీలు సంబంధిత న్యాయవాది పోలీస్ శాఖ అధికారులతో కలిసి చర్చించి రాజీమార్గం కోసం లోక్ అదాలత్ ను సంప్రదిం చాలన్నారు. ఎన్నో ఏళ్లగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కార నిమిత్తం మెగా లోక్ అదాలత్ ను చేపడుతున్నామని ఆవేశాలకు గురికాకుండా సమయాన్ని వృథా చేసు కోకుండా కోర్టుల చుట్టూ తిరగకుండా సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌ను ఆశ్రయించాలని ఆయన కోరారు.

'జయహో చంద్రయాన్ ర్యాలీ'

విశాలాంధ్ర-పలమనేరు: చంద్రయాన్ 3 విజయ వంతం అయినందుకు పలమనేరు పట్టణంలోని లక్ష్మీనగర్ కాలని మండల పరిషత్ పాఠశాలలో పిల్లలందరు జాతీయ జెండాలు చేతబూని జయహో చంద్రయాన్ జయహో భారత్ అంటు చంద్ర హారంలా తిరుగుతు సంబరాలు చేసుకున్నారు. అంగన్ వాడీ పిల్లల నడుమ జాతీయ జెండాలతో చంద మామరావే జాబిల్లి రావే అనే పాటలతో చంద్రయానికి జై అంటూ ఉత్సాహ పరుస్తూ పిల్లలకు చాక్లెట్లు పంచిపెట్టారు. అనంతరం చంద్రయాన్ 3 విజయవంతం కావడం గురించి శాస్త్రవేత్తల గురించిపిల్లలకి తెలియజేసి సేవా కార్యకర్త మధుమోహన్ రావ్, యోగ గురు నందగోపాల్ పిల్లలకు తెలిపారు.

యాజమాన్య పద్ధతులపై మామిడి రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-పలమనేరు: ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి పంటలో కోత అనంతరం యాజమాన్య పద్ధతుల పైపలమనేరు మండలంలోని ఫకీర్ పల్లి గ్రామంలోని సుబ్రమణ్యం రెడ్డి మామిడి తోటలోశిక్షణ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉద్యాన అధికారి డి. మధు సూధన రెడ్డి, శాస్త్రవేత్త రెడ్డి రాంశాస్త్ర వేత్త చిత్తూరు డి ఏఏటి సెంటర్ మామిడి పంటలో కోత అనంతర యాజమాన్య పద్ధతులు పై రైతులకు అవగాహన కల్పించారు. మామిడి పంటలో కోత అనంతరం చేపట్టే యాజమాన్య పద్ధతులు పై నే పంట దశ లో వచ్చే దిగుబడి ఆధారపడి ఉంటుందని తెలియజేశారు.మామిడి పంటలో సాగు ఖర్చులు తగ్గించే విధంగా రైతులకు అవగాహన కల్పించారు.మామిడి పంటలో కోత అనంతరం మామిడి చెట్లకు కొమ్మ కత్తిరింపులు జరపాలని 1 లీటర్ నీటిలో 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు.మామిడి పంటలో జనుము,జీలుగపిల్లి పెసర లాంటి పచ్చి రొట్ట నిచ్చే పంటలను పెంచి కలియ దున్నాలని చెప్పారు.10 సంవత్సరాల మామిడి చెట్టుకు సుమారుగా 100 కేజీ లపశువుల ఎరువు 2కేజీ లయూరియా 5 కేజీలసింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువులను చెట్టు మొదలు నుండి 3 - 4 అడుగుల దూరంలో 30-45 సెంటీమీటర్ ల గాడి తీసి వేయాలని తెలిపారు. మామిడి తోటను వాలుకు అడ్డంగా రెండు సార్లు దున్నితే సరిపోతుందని చెప్పారు. ఎక్కువ సార్లు దున్నవలసిన అవసరం లేదని తెలిపారు.ఉద్యాన అధికారి లక్ష్మీ ప్రసూన ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రయాన్ విజయవంతం తో సంబరాలు

విశాలాంధ్ర -పులిచెర్ల కల్లూరు: పులిచెర్ల మండ లం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం చంద్రయాన్-3 విజయవంతం కావడం తో ఉపాధ్యాయులు విద్యార్థులు సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి హెచ్ఎం వెంక టరమణారెడ్డి మాట్లాడుతూ చంద్రయాన్ విజయ వంతంతో భారతదేశ కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగాయని అన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మాట్లా డుతూ ప్రపంచ దేశాలకు దీటుగా రాకెట్ శాస్త్రం సాంకేతిక పరిజ్ఞానంలో భారత్ ముందుకు దూసుకుపోతూ బుధవారం సాధించిన విజయంతో ప్రజ్ఞాన్ రోవర్ 14 రాత్రులు 14 పగలు నిర్విరామంగా చంద్రుడు పై తిరిగి అక్కడ విశేషాలను విక్రమ్ ల్యాండర్ ద్వారా బెంగళూరులోని స్రవ సంస్థకు అందజేయడం జరుగుతుందని అన్నారు భవిష్యత్తులో శుక్లాంతోపాటు ఇతర గ్రహాల పైకి వెళ్లే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట సిద్దులు ,రాజేంద్ర, వేణుగోపాల్, దేవేంద్ర నాథ్ రెడ్డి, సైదుల్లా, రాజశేఖర్ ,మహమ్మద్ రఫీ, చలపతి, స్నేహమాలిని ,హసీనా, విమల విక్టోరియా ,పద్మ వేణి ,పూల రాజేంద్ర, ఆంజనేయులు, లలిత, వెంకటరత్నం , విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రొంపిచెర్ల : భారత దేశం నూతన చరిత్ర సృష్టించిందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సలీంబాషా అన్నారు. చంద్ర యాన్-3 సక్సెస్ పై హర్షం వ్యక్తం చేశారు. ఇన్స్పైర్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇన్స్పైర్ డైరెక్టర్ గాలేటీ జాకీర్ హుస్సేన్, ఇనిస్టి ట్యూట్ విద్యార్థులతో కలిసి జాతీయ జెండాతో పురవీధులలో ర్యాలీ నిర్వ హిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం జాబిల్లి పై ఉత్తర ధృవం పై ల్యాండింగ్ అయి అడుగు పెట్టిందన్నారు. చంద్రుడి పై చంద్రయాన్-3 దిగ్విజయంగా కాలు మోపేందుకు కృషి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. శాస్త్రవేత్తల కృషి ఘననీయమని అన్నారు. భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఐ లవ్ మై ఇండియా, మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా, ఇన్స్పైర్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, గురు, అబూబకర్, కిషోర్, నేమీ చంద్ పటేల్, రాజా సాహెబ్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

అధికార పార్టీ అక్రమ కేసులపై టీడీపీ నిరసన దీక్ష

విశాలాంధ్ర - వి. కోట : రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయ కులు కార్యకర్తలపై బనాయి స్తున్న తప్పుడు కేసులను నిరసి స్తూ మండల కేంద్రమైన వీ. కోటలో గురువారం ఆ పార్టీ నాయకులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరం లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం ఉందని ఇష్టారాజ్యంగా టీడీపీ నాయకులు, కార్యకర్తల పై తప్పుడు కేసులు బనా యించి ప్రశ్నించే గొంతులను అణగదొక్కేందుకు ఈ ప్రభుత్వం పోలీసులను పావులుగా వాడుకుంటోందని ఆరోపించారు. ఇటీవల పుంగ నూరు లో జరిగిన ఘటనలో కేసులతో ఎలాంటి సంబంధం లేని వీ. కోట టీడీపీ ముఖ్య నేతలపై అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ధీరజ్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్,పి. నాగభూషణం, సర్పంచులు విష్ణు, విశ్వనాథ్, మైనార్టీ నాయకులు షేక్ ఉమర్, అయాజ్, ముకుంద నాయుడు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్వైవార్షిక లబ్ధి ద్వారా జిల్లాలో 4455 మందికి రూ.4.85 కోట్లు లబ్ధి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్న కృత నిశ్చయంతో, అర్హులై ఉన్న ఎవరూ ఏ కారణం చేతనైనా లబ్ధి అందకుండా ఉండిపోరాదన్న దృఢ సంకల్పంతో అర్హత కలిగి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాల లబ్ధిని ఏటా రెండు పర్యాయాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి కంప్యూటరు బటన్ నొక్కి వారి ఖాతాలకు జమ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సచివాలయం నుండి వర్చువల్ విధానంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్.షన్మోహన్, చిత్తూరు నగర మేయర్ అముద, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ శైలజా రెడ్డి, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ భారతి, సంబంధింత అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో డిసెంబర్, 2022 నుండి జూలై, 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణంచేతైనా లబ్ధి అందని వారిలో అర్హులైన వారిలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 114 మంది లబ్ధిదారులకు రూ.27.10 లక్షలు, రైతు భరోసా పథకం కింద 301 మంది రైతులకు రూ.12.29 లక్షలు, జగనన్న వసతి దీవెన క్రింద 1,025 మంది విద్యార్థుల తల్లులైన 987 మంది ఖాతాలకు రూ. 89.11 లక్షలు, జగనన్న విద్యా దీవెన క్రింద 1,422 మంది విద్యార్థుల తల్లులు 1136 మంది ఖాతాలకు రూ.1.71 కోట్లు, అమ్మఒడి కింద 331 మందికి రూ.43.03 లక్షలు, చేదోడు పథకం కింద 945 మందికి రూ.94.50 లక్షలు, ఈబిసి నేస్తం క్రింద 315 మందికి రూ.47.25 లక్షలు, నేతన్న నేస్తం క్రింద 02 మందికి రూ.48 వేలు మొత్తం 4455 మంది లబ్ధిదారులకు రూ.4.85 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమానికి డిఆర్‌డీఏ పీడీ తులసి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గాలేరు- నగరి సుజల స్రవంతి హుళక్కేనా?

- సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలి
- పోస్టర్ ఆవిష్కరణలో సీపీఐ నాయకుల పిలుపు

విశాలాంధ్ర -నగరి : రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమను సస్య శ్యామలం చేస్తామని నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఇచ్చిన హామీ గాలిలో కలిసిపోయిందని దానికి నిదర్శనం గాలేరు -నగరి ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా మారిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు విమర్శించారు. గురువారం నగరిలో సీపీఐ బస్సు యాత్ర పోస్టర్‌ను సీపీఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, సహాయ కార్యదర్శి టి.జనార్దన్, ఏరియా కార్యదర్శి కోదండం తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా నీటి ప్రాజెక్టుల్లో ఒక్క ఇంచీ కూడా కదలిక లేదని రోజువారి డిజైన్లు మార్పు చేసుకుంటూ కాలయాపన చేయడం, కేటాయించిన నిధులను కూడా పక్కదారి పెట్టించడం షరా మామూలైందన్నారు. ఈ ప్రభుత్వానికి నీటి ప్రాజెక్టుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని ఫలితంగా రైతాంగం ఘోరమైన స్థితికి నెట్టబడ్డారని సత్వరమే ఈ ప్రభుత్వాన్ని సాగనం పాలని పేర్కొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 17న ప్రారంభించిన బస్సు యాత్ర సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో బహిరంగ సభతో ముగుస్తుందని ఆ సభకు 30,000 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొని ఈ ప్రభుత్వానికి హెచ్చరిక చేయడానికి సిద్ధపడుతున్నామని పేర్కొన్నారు. కేంద్రం లోని మోడీ ప్రభుత్వం దేశాన్ని అన్ని విధాల అదోగతి పాలు చేసిం దని అప్రజా స్వామ్యం గా పాలన సాగి స్తోందని, దళితులు, మైనా ర్టీలు, కార్మికులు, కర్షకు లపై దాడులు సాగిస్తోందని తెలిపా రు. 'దేశాన్ని రక్షించం డి.. రాష్ట్రాన్ని కాపాడండి...' అనే నినాదంతో జరిగే ఈ బస్సు యాత్రలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వేలన్ బాషా, రవి, సిరావుద్దీన్ పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్త కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం : వైసిపి కార్యకర్త అప్పయ్యప్ప అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడంతో జడ్పీటీసీ నితిన్ రాజుపేట గ్రామా నికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని కుటుంబానికి తక్షణ సాయంగా పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గురువా రం ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆదుకుంటామని చిత్తూరు ఎంఎల్సి భరత్ ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజుపేట సర్పంచ్ బాలమురుగన్, సచివాలయ కన్వీనర్ అజయ్ రెడ్డి, కిషన్ రెడ్డి, రోషన్ రెడ్డి, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

చంద్రయాన్ -3 విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: చంద్రయాన్ -3 విజయో త్సవ సంబరాలలో భాగంగా గురువారం ఉదయం 10 గంటల నుండి 11.30 గంటలు వరకు ఆర్ కె ఎస్ ఆర్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆర్‌కెఎస్ ఆర్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులతో ఊరేగింపు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంను ఆర్‌కేఎస్‌ఆర్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసి యేషన్ అధ్యక్షులైన కృష్ణ స్వామి రాజు సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం, శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలబడడం మనకెంతో గర్వకారణం అన్నారు. ఈ విషయంపై పిల్లలలో చైతన్యాన్ని తీసుకొని వచ్చి, మరి ఎంతోమంది విద్యా ర్థిని, విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాలలో జిజ్ఞాసను పెంచుకొని, ఈ రంగంలో నిష్ణాతులై భవిష్యత్తులో మరెందరో శాస్త్రవేత్తలుగా తయా రు కావాలనే ఆశాభావంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం శాస్త్రవేత్తలుగా ప్రపంచం నలుమూలలో ఉన్నారు. ఆ విధంగా మరెందరో శాస్త్రవేత్తలుగా తయా రవ్వాలని మన పాఠశాల, మన గ్రామమైన కార్వేటి నగరం ఖ్యాతిని పెంపొందించాలన్నదే తమ ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన, రామిశెట్టి రాజశేఖర్, శశిధర్ రెడ్డి, హేమాద్రి, విజయ్ కుమార్ పిళ్ళై, ,కుమార్ రాజు, మధు, రోశయ్య, కొప్పేటి ప్రసాద్, నరసిం హులు నాయుడు, యుగంధర్, గౌతమ్, రాఘవ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అవడానికి కావలసిన సహాయ సహకారాలు అందించిన ఆర్‌కెఎస్ ఆర్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కోటేశ్వరరావు , ఉమా శంకర్ , మాధవ రెడ్డి , ఉపాధ్యాయ బృందం, ఇతర సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని ఇస్రో వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

రూ 3 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణం

విశాలాంధ్ర -పులిచెర్ల కల్లూరు: పులిచెర్ల మండలం దిగువ పోకల వారిప ల్లె వద్ద ఎంపీ పెద్దిరెడ్డి వెంక ట మిథున్ రెడ్డి ఎంపీ నిధుల నుంచి బస్ షెల్టర్ నిర్మాణానికి మూడు లక్షలు మంజూరు చేశారని ఎంపీటీసీ పోకల చంద్ర, సర్పంచ్ ఉమాదేవి గంగయ్య లు తెలిపారు. నిధులు మంజూరు కావడంతో బస్ షెల్టర్ ను త్వరితను పూర్తి చేసామని తద్వారా ప్రయాణికులకు ఈ బస్సు షెల్టర్ ఎంతో ప్రయోజకరంగా ఉన్నదని వారు తెలిపారు.

రాయితీ పై ఉలవల విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర - వి. కోట : మండలంలో రాయితీ పై ఉలవల విత్తనాల పంపిణీ నీ ఎంపీపీ కే. యువరాజ్ ప్రారంభించారు. ముదరందొడ్డి పంచా యతీ లోని రైతు భరోసా కేంద్రం లో గురువారం స్థానిక సర్పంచ్ దామోదర్ తో కలసి రైతులకు 80 శాతం సబ్సిడీ తో ఉలవల విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో వేరుశెనగ సాధారణ సాగు విస్తీర్ణం 2851 హెక్టార్లు ఉండగా అందులో 356 హెక్టార్లు మాత్రమే రైతులు సాగు చేశారని మిగిలిన విస్తీర్ణం లో ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు సాగు చేసేందుకు మండలానికి 126.50 క్వింటాళ్లు ఉలవల విత్తనాలను రైతు భరోసా కేంద్రం లో నమోదు చేసుకొన్న రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఒక కేజి ఉలవలు పూర్తి ధర రూ, 108 కాగా రాయితీ రూ, 86.40 రూపాయలు పోను రైతులు రూ.21.60 చెల్లించి ఉలవలు విత్తనాలు పొంద వచ్చున్నారు. విత్తనాలు తీసుకునే ప్రతి రైతు ఉలవల సాగు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు దా, తమిమ్ ఖాన్, లక్ష్మణ రెడ్డి, రెస్కో డైరెక్టర్ భూపతి, వ్యవసాయ అధికారి బి రాజ్యలక్ష్మీ , రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

27న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నగరి, కార్వేటినగరం: న్యూస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన ఎఫ్. ఆర్. ఎస్ యాప్ లు తీసివేయాలని, దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ నాయకు లు డిమాండు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలను వేతనాలు పెంచి ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలి ఈ నెల 27న విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా ఉపాధ్యక్షులు రాధమ్మ పిలుపు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు గౌరవ వేతనం పెంచి ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తిం చాలని మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీగా గుర్తించి వేతనాలు పెంచాలని గ్రా ద్యూటీ ఇంప్లిమెంట్ చేయాలని అంగనవాడి వాళ్ళ సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్లు, హెల్పర్స్ పనిభారం పెరిగిందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక ఎఫ్ ఆర్ ఎస్ యాప్ లు ప్రవేశపెట్టారని, దీని వలన ఉద్యోగులు అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్మికులకు కనీస వేతనం కింద రూ.26,000 ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ 27 వతేదీ అంగన్‌వాడీ సంఘాల రాష్ట్ర సదస్సు విజయవాడలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో జరుగనుందని తెలిపారు. ఈ సదస్సుకు కేంద్ర కార్మిక సంఘాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయట్లేరన్నారు. తెలంగాణ ప్రభు త్వం వర్కర్ కు వేతనంగా రూ.13,5000 ఇస్తుంటే, ఏపీలో రూ.11,500 ఇవ్వడం దారుణమన్నారు. అంగన్‌వాడీ ప్రాజెక్టు సందే హెల్పర్స్ అసోసి యేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రాధమ్మ ప్రాజెక్టు నాయకులు లక్ష్మీనరసమ్మ చెంచులక్ష్మి, ఉమా గుణ సౌదామి పద్మ ప్రాజెక్టు నాయకులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు శిక్షణ

విశాలాంధ్ర -సదుం : సదుం మండలం లో ఈరోజు 24.08.2023 నాడు ఉదయం 10 గంటలకు సదుం మీటింగ్ హాల్ నందు మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మామిడి లో కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్త లు గురించి రైతులకు చాలా విపులంగా జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి, శాస్త్రవేత్త లు డాక్టర్ రెడ్డి రాము , రాఘ వేంద్ర , తెలిపారు. సదస్సు కు సంబంధించిన ముఖ్య అంశాలు కాయలు కోసిన 15-20 రోజులు తరవాత, అడ్డ దిడ్డం గా పెరిగిన ఎండు కొమ్మలను పూర్తిగా కత్తిరించాలి, కత్తిరించిన కొమ్మ భాగానికి 10 ని ఒక లీటర్ నీటిలో కలిపి ఆ ద్రావణన్ని పూయాలి, పూత నిలబడటానికి అర్కా మాంగో స్పెషల్ అనేది బెంగళూరు వారిచే కొత్తగా కనుగొనబడిన పోషకం ని ఒక లీటర్ నీటిలో 8 లు కలిపి పిచికారీ చేయాలని సంతోష్ కుమార్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు తెలిపారు .

మన ఊరు మనబడి సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 1938 చిత్తూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 27వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు బాబు బాలభవన్ ప్రాథమిక పాఠశాల చిత్తూరు నందు మన ఊరు మనబడి అనే అంశంపై సదస్సు నిర్వహిస్తామని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ ఊరిలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రాధాన్యతను గురించి విద్యార్థి యొక్క ప్రాథమిక విద్యపై తల్లిదండ్రుల అవగాహన కల్పించుటకు మన ఊరిలో నెలకొన్న పాఠశాల మంచి అభిప్రాయాన్ని కల్పించి ఎన్రోల్మెంట్ పెంచుటకు తదితర అంశాలపై ఉపయోగపడుతుందని తెలి పారు. ఈ సదస్సుకు చిత్తూరు మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఉపాధిని కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పులిచెర్ల కల్లూరు: ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్విని యోగం చేసుకోవాలని సామా జిక తనిఖీ ఎస్ఆర్ పి జె .ఎస్ రాజు అన్నారు. పులిచెర్ల మం డలం దేవళంపేట సచివాల యంలో గురువారం సర్పంచ్ ఉషారాణి అధ్యక్షతన ఉపాధి సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో డీఆర్ పి గత వారం రోజులుగా ఉపాధి పథకంలో జరిగిన పనులు పై చేపట్టిన సామాజిక తనిఖీ నివేదికను వివరించారు. ఈ కార్యక్ర మంలో ఏపీవో షౌకత్ ఆలీ, ఈసి కృష్ణయ్య, వైసిపి నాయకులు హేమచంద్ర రెడ్డి, నరసింహులు, ఎఫ్ ఏ రాజగోపాల్, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

3న ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : స్థానిక వరదయ్య పాళెం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా బండి చలపతి, తరుణ్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబరు 3వ తేదీ జిల్లా మహా సభలు జరుగుతున్నాయని ఈ మహాసభలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకి చేస్తున్న మోసాలపై, రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారం లోకి రాక ముందు ఒకమాట, వచ్చిన తరువాత ఒకలా వ్యవహరి స్తున్నారని, పూర్తిగా ప్రభుత్వ విద్యను నాశనం చేసి బడా కార్పొరేట్ లకు మాత్రమే విద్యను వ్యాపారంగా మార్చి పేద విద్యార్థులకి అన్యాయం చేస్తోందన్నారు. మరో వైపు చదువుకున్న విద్యార్థులు రోడ్లపై ఖాళీగా తిరుగుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సంఖ్య పెరుగుతుంటే వాటి గురించి ముఖ్యమంత్రి పట్టించుకోకుండా, రాష్ట్రంలోని ఉద్యోగాలను భర్తీ చేయకుండా విద్యార్థులకి, నిరుద్యోగులకి అన్యాయం చేస్తున్నారన్నారు. పెండింగ్ లో వున్న అమ్మ వడి, వసతి దీవెన, విద్యా దీవెనలను విడుదల చేయాలని సెప్టెంబర్ 3వతేదీ తిరుపతిలో జరిగే జిల్లా మహాసభకు మండలం నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమం లో నాగార్జున, కేశవ కిషోర్, చందు, గోపి, లోకేష్ పాల్గొన్నారు.

26న ఎంజీఎంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి పట్టణ శివారులో చెన్నై రోడ్డులో గల ఎంజీఎం ఆస్పత్రిలో ఈ నెల 26వ తేదీ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంజీఎం గ్రూప్స్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు జన్మదినం పురస్కరించుకుని ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రక్తదాతలు ఈ శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నవరత్నాలు ద్వైవార్షిక నగదు లబ్ధిపై హర్షం

విశాలాంధ్ర - తిరుపతి : తాను దుస్తులు ఇస్త్రీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, సచివాలయం కెళ్లి దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇప్పుడు జగనన్న చేదోడు పథకం కింద లబ్ధి పొందానని వాలంటీర్లు చెప్పారు చాలా సంతోషంగా ఉందని జీవకోనకు చెందిన మునిరత్నం గురువారం పేర్కొన్నారు. వచ్చిన డబ్బుతో తోపుడు బండి , ఇస్త్రీ పెట్టె లాంటివి తీసుకుంటానని, పేదలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌కి ధన్యవాదాలని తెలిపారు. జీవకోనకు చెందిన విజయశ్రీ మాట్లాడుతూ మా మనవరాలు కు అమ్మ ఒడి వచ్చిందని సచివాలయ సిబ్బంది తెలిపారని, సంతోషంగా వుందన్నారు. ఇంతకు ముందు తాను చేయూత పథకం ద్వారా లబ్ధి పొందానని, పేదలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు.

శ్రీకాళహస్తి ఆడపడుచుకు అభినందనలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చంద్రయాన్-3 విజయోత్సవంలో కీలక పాత్ర పోషించిన శ్రీకాళహస్తి ఆడపడుచు కల్పనకు శ్రీకాళహస్తి కి యోగ శిక్షకులు, అభ్యాసకులు అభినందనలు తెలిపారు. ఈ మేరకు వారు గురువారం శుక బ్రహ్మాశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా కేంద్రంలో చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయాన్ మిషన్ కార్యక్రమంలో కీలకపాత్ర పోషించిన శ్రీకాళహస్తి ఆడపడుచు కల్పనను వారు గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ పతాకాలను ప్రదర్శిస్తూ జయహో ఇస్రో అంటూ నినాదాలు చేశారు. యోగా అభ్యాసకురాలు కళ మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్త చంద్రయాన్ మిషన్ డిప్యూటీ డైరెక్టర్ కల్పనా శ్రీకాళహస్తి ఆడపడుచు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు నిరంతర కృషి మొక్కు వోని దీక్షతో చంద్రమండలంపై ఇప్పటివరకు ఎవరు కాలు మోపని దక్షిణ ధృవం పై ల్యాండర్ దింపిన ఘనత సాధించడం దేశానికి గర్వకారణం అన్నారు. శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగమాస్టర్ మార్కండే యులు, యోగా శిక్షకులు భాస్కర్, గరికపాటి రమేష్ బాబు, సూర్య కుమార్ పా ల్గొన్నారు.

25,26 న సిటిజన్ ఔట్ రిచ్ క్యాంప్: కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి : ఈ నెల 25, 26 వ తేదీలలో నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించే సిటిజెన్ ఔట్ రీచ్ క్యాంప్ లో అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిటకు చేర్చుటకు "సిటిజన్ ఔట్ రిచ్ క్యాంపెయిన్" కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 25, 26 తేదీల్లో శుక్ర, శని వారాల్లో వార్డు సెక్రటరీలు, వార్డు వాలంటీర్లు, నగర పాలక సంస్థ ఉన్నతాధికారులు వార్డు సచివాలయ పరిధిని పరిగణలోనికి తీసుకుని ప్రతి క్లస్టర్‌లో 50 ఇండ్లకు ఒక్క టీంగా ఏర్పాటు చేశామని అన్నారు. వీరు ప్రతి ఇంటికి ఆధార్ సర్వీసుల పైన అవగాహన, మునిసి పల్ సర్వీసుల పై అవగాహన వెల్ఫేర్ క్యాలెండర్, సచివాలయం సెక్రటరీ ఫోన్ నెంబర్లు వివరాలు, మీసేవ , నాన్ మీసేవ సర్వీసెస్ పై తెలిపేందుకు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకొనే విధానాలపై వార్డ్ మొత్తం పర్యటించి వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

అప్రకటిత విద్యుత్ కోతలు ఆపకపోతే ఉద్యమం: టీడీపీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గ్రామీణ ప్రాంతాల్లో అప్రకటిత విద్యుత్ కోతలు ఆపకపోతే ఉద్యమం చేస్తామని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి రంగినేని చెంచయ్యనాయుడు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో సుమారు నెల రోజులుగా రాత్రి వేళల్లో గ్రామీణ ప్రాంతాల్లో అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజూ రాత్రి వేళల్లో వరుసగా మూడు గంటలకు పైగా విద్యుత్ కోత విధిస్తున్నందున ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, పసి పిల్లలు పడుతున్న బాధ వర్ణనాతీతం అన్నారు. విద్యుత్ కోత ఎందుకు విధిస్తున్నారో అని అడిగితే ఈఆర్ఎస్ అంటున్నారన్నారు. ఇది వాస్తవం కాదన్నారు. ప్రభుత్వం తమ లాభాల కోసం విద్యుత్ ను ప్రైవేటు పరిశ్రమలకు విక్రయిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలను ఇబ్బంది పెడుతోందని రంగినేని చెంచయ్య నాయుడు ఆరోపించారు. విద్యుత్ కోతలు ఎత్తి వేయక పోతే శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు.

పేదల ఇంటి పట్టాల ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

తహశీల్దారుకు ఆర్‌డీవో ఆదేశం

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : గోపాలరావు కాలనీలో నకిలీ పట్టాల భూబా గోతంపై నిగ్గు తేల్చాలని, పేదల పట్టాలని ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహశీల్దారు గౌరీశంకర్‌ని ఆర్డీవో చంద్రముని ఆదేశిం చారు. ఇందిరా నగర్ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రహరీగోడ నిర్మాణంతో దారి సమస్యపై ఆర్‌డీవో విచారణ వరదయ్యపాలెం మండలంలో పేదలకిచ్చిన పట్టాలని ఆక్రమించే కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టి నకిలీ పట్టాలను సృష్టించి ఇంటి స్థలాలు ఆక్రమణ అమ్మకాలతో మోసం చేస్తున్న అక్రమాలపై నిగ్గు తేల్చాలని ఆర్డీవో చంద్రముని తహశీల్దారు గౌరీశంకర్ ను ఆదేశించారు. ఇందిరానగర్ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణంతో వెనుకనున్న స్థానికులకు దారి సమస్య ఏర్పడటంపై స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ కోరుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్డీవో తహశీల్దారు తో కలిసి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. దారికోసం ప్రజా సౌకర్యార్థం ఎంపిడిఓ కార్యాలయం మీదుగా వెళ్లే దారిని కల్పించేలా ప్రహరీ గోడను నిర్మించాలని ఆర్డీవో అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులని కోరారు. అనంతరం ఇందిరానగర్ లో వివిధ భూసమస్యలు భూఆక్రమాలపై రెవెన్యూ రికార్డుల మార్పులు వంటి సమస్యలపై సిపిఐర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుత్తి త్యాగరాజు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నా, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్, వీఆర్వో నాగేంద్ర, సర్వేయర్ రమణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

జిల్లాలో ద్వైవార్షిక పథకాల మంజూరులో 6303 మందికి లబ్ధి: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : అర్హత గల ప్రతి ఒక్కరూ నవరత్నాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి పరిశీలన చేసి ద్వై వార్షిక విధానంలో అర్హతగల వారికి లబ్ధి కలిగేలా నిర్ణయించిన నేపథ్యంలో జిల్లాలో 6303 మందికి రూ. 9.28 కోట్లు మంజూరు అయిందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి అర్హతగల లబ్ధిదారులకు ద్వై వార్షిక నగదు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించగా, కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీక్షించే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ , అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా ఒకటికి రెండుసార్లు క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. గత మాసంలో జగనన్న సురక్ష నిర్వహించామని ఏ కారణం వల్ల అయినా అర్హత కలిగి పథకాల అందని లబ్ధిదారులను కూడా గుర్తించామని, ప్రతి ఆరు మాసాలకు అర్హత గుర్తించి పథకాలు అందిస్తున్నామని, అందులో భాగంగా నేడు 4 వ సారి ద్వై వార్షిక విధానంలో అర్హతగల వారికి లబ్ధి కలుగుతోందన్నారు. ఇప్పటికీ ఎవరైనా అర్హత గలిగి పథకాలు అందకుండా వుంటే మరో 30 రోజుల సమయం వుందని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నేడు 4 వ సారి ద్వై వార్షిక విధానంలో నగదు జమ వై ఎస్ ఆర్ ఆసరా 1121 మందికి రూ. 2.76 కోట్లు , జగనన్న వసతి దీవెన 1279 మందికి రూ. 1.12 కోట్లు, జగనన్న విద్యా దీవెన 1559 మందికి రూ. 2.39 కోట్లు, అమ్మ ఒడి 669 మందికి రూ. 1 కోటి , చేదోడు 1209 మందికి రూ. 1.21 కోట్లు , ఇ బి సి నేస్తం 324 మందికి రూ. 49 లక్షలు , మత్స్యకార భరోసా ఆరుగురికి .రూ. 60 వేలు, నేతన్న నేస్తం ఏడుగురికి రూ. 17 లక్షలు , వ్యవసాయ శాఖకు సంబంధించి 129 మందికి రూ. 80 వేలు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు రూ. 9.28 కోట్ల మెగా చెక్కును కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి వెల్ఫేర్ ఆఫీసర్ చెన్నయ్య, డీఎల్‌డిఓ సుశీలాదేవి, మెప్మా పీడీ రాధమ్మ , డిఆర్‌డిఏ , మెప్మా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో దొంగలు హల్‌చల్- భారీ చోరీ

విశాలాంధ్ర -చంద్రగిరి: చంద్రగిరి కొత్తపేట ప్రశాంత్ నగర్ లో భారీ చోరీ జరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న కొమ్మినేని నాగరాజ పనులు నిమిత్తం సోమవారం బెంగుళూరు వెళ్లాడు. మంగళవారం సాయంత్రం ఇంటికి చేరుకొని చూసే సరికి ఇంటి తలుపు పగులగొట్టినట్లు కనుగొన్నాడు. ఇంటి లోపలికి వెళ్ళి చూసేసరికి బీరువాలో దాచి ఉంచిన 25 సవర్ల బంగారు ఆభరణాలు,అర కిలో వెండి తో పాటు 50 వేలు రూపాయలు నగదు కనిపించలేదు. ఎవరో గుర్తుతెలియని దొంగలు కుటుంబ సభ్యులు ఎవ్వరూ ఇంటిలో లేని సమయం చూసుకొని దొంగిలించి కొని వెళ్ళినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, వేలుముద్రల నిపుణులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉండగా భారతి నగర్ కు చెంది ఉద్యోగ రీత్యా బయట ప్రదేశంలో వుంటున్న ఓ ఇంటిలోకి దొంగలు ప్రవేశించి అల్మారా లోని దుస్తులను చిందర వందర చేసి గాలించినా ఏమీ దొరక్క పోవటంతో వెనుతిరిగి వెళ్ళినట్లు సమాచారం.

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి

విశాలాంధ్ర - నాయుడుపేట : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని సిపిఎం నాయకులు ఎస్ ముకుంద, ఎస్ మహేష్ బాబు లు డిమాండ్ చేశారు. గురువారం నాయుడుపేట సిఐటియు కార్యాలయంలో అధిక ధరలను వ్యతిరేకిస్తూ పాంప్లెట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలు,వంట గ్యాస్ ధరలు జీఎస్టీ విద్యుత్తు చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపుతున్నారనివిమర్శించారు. అదిక ధరలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఏకమై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిఐటియు నాయకులు ఎస్.సుబ్రహ్మణ్యం, కె.వేలు, కె.బాలకృష్ణ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి టీడీపీలో సర్వే గుబులు..!

- 'అతి విశ్వాసం'పై కార్యకర్తల అసంతృప్తి - బొజ్జల సుధీర్ రెడ్డి మారకుంటే భవిష్యత్తు కష్టమే

విశాలాంధ్ర-తొట్టంబేడు : శ్రీకాళహస్తి టీడీపీలో రాబిన్ శర్మ బృందం సర్వే గుబులు పట్టుకుంది. సార్వత్రిక ఎన్నికలు ఎనిమిది నెలలు ఉండగానే టీడీపీలో కొందరు నేతలు 'అతి విశ్వాసం' ప్రదర్శిస్తుండటం కార్యకర్తలను తీవ్ర అసంతృప్తికి గురి చేస్తోంది. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మారకపోతే భవిష్యత్తు కష్టమేనని టీడీపీ శ్రేణులే బహిరంగంగా అంటున్నాయి. బొజ్జల గోపాలకృష్ణా రెడ్డిని ముంచిన కోటరీనే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కూడా నిలువునా ముంచడానికి ఉద్దేశ్యపూర్వకంగా క్రియాశీలక నేతలను, కార్యకర్తలను దూరం చేస్తోంది. ఈ విషయం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి తెలిసినా ఆత్మ విమర్శ చేసుకోక పోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభిస్తోంది. చంద్రబాబు సభలకు వేల సంఖ్యలో జనం తరలివస్తున్నారు. ఈ సభలు చూస్తే ఆంధ్రప్రదేశ్ లో మార్పుకు సంకేతంగా కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టీడీపీకి ప్రతికూల పవనాలు వీస్తున్నాయని రాబిన్ శర్మ సర్వే బృందం కుండ బద్దలు కొట్టడం ఆ పార్టీ శ్రేణులను ఆందోళనకు గురి చేస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు... శ్రీకాళహస్తిలో బుధవారం నియోజకవర్గ టీడీపీ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబిన్ శర్మ బృంద సభ్యులు పాల్గొన్నారు. వీరు నేతలు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం శ్రీకాళహస్తిలో వైసీపీ కంటే టీడీపీ బాగా వెనకబడి ఉన్నట్లు కార్యకర్తల ముందే కుండ బద్దలు కొట్టారు. ఏయే మండలాల్లో వెనుకబడిందీ కూడా చెప్పినట్లు తెలిసింది. కొసమెరుపు ఏమిటంటే ఈ సమావేశంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా ఉండటం. వాస్తవానికి ఈ సమావేశానికి చాలా మందిని పిలిచినా తక్కువ మంది వచ్చారు. దీంతో టీడీపీ శ్రేణుల్లో కొందరిలో గాబరా... మరి కొందరిలో భవిష్యత్తు గురించి గుసగుసలు వినిపించాయి. తిరుపతి జిల్లాలో ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో రకమైన పద్ధతిని టీడీపీ అధిష్టాన అవలభిస్తోంది. ఈ నెల 22వ తేదీన సూళ్లూరుపేటలో జరిగిన నియోజకవర్గ ముఖ్యుల సమావేశంలో పాల్గొన్న సర్వే టీమ్ ఒక్కొక్క నేతను విడివిడిగా పిలిచి అభిప్రాయ సేకరణ చేశారని తెలిసింది. సత్యవేడు నియోజక వర్గ ముఖ్య నేతలను గురువారం మంగళగిరి ప్రధాన కార్యాలయానికి పిలిపించారు. అయితే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సర్వేటీమ్ స్వయంగా పినాయిల్ వేసి అందరి ముందు కడిగేశారు. త్వరలోనే శ్రీకాళహస్తి ముఖ్యులకు అధిష్టానం నుంచి పిలుపు రానున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏపీలో ముందస్తుకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున చంద్రబాబు నాయుడు ఎన్నికల కసరత్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే నిర్ణయమైన అభ్యర్థులను కూడా ప్రస్తుతం జరుగుతున్న సర్వేతో పాటు... ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో ఆయా నియోజకవర్గ ఇన్ చార్జిల పనితీరు మదింపు వేసి తుదిగా అభ్యర్థులను ఎంపిక చేస్తారనే ప్రచారం వుంది. ఎన్నికలు ముంగిట పెట్టుకొని స్థానిక ఎన్నికల్లో చేతులెత్తేసిన పలువురు ఇన్ చార్జిల తలరాతలు మారిపోతాయని చెబుతున్నారు. పరిమితమైన స్థానిక ఎన్నికల్లోనే వైసీపీ వాళ్లను దీటుగా ఎదుర్కోలేని వారు సాధారణ ఎన్నికల్లో ఎలా ఉంటారని టీడీపీ అధిష్టానం ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. ఇక శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సర్వే బృందం అంచనా మేరకు టీడీపీ ఇరవై వేల ఓట్ల మైనార్టీలో ఉన్నట్లు తేలిందని తెలిసింది. ఈ అంశమే ఈ నెల 23వ తేదీ బుధవారం జరిగిన సమావేశంలో వెల్లడి చేశారని తెలిసింది. రేణిగుంట, ఏర్పేడు మండలాల్లో టీడీపీ బాగా వెనుకబడి ఉదని వారు తేల్చారట. వాస్తవం కూడా ఇదే. 2014లో జరిగిన ఎన్నికల్లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గెలుపొందినపుడు కూడా ఈ మండలాల్లో మైనస్‌లో పడ్డారు. చివరకు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సొంత మండలంలో కూడా మైనస్ లో పడ్డారు. ఈ మండలంలో రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువ. కేవలం తొట్టంబేడు, శ్రీకాళహస్తి పట్టణంలో వచ్చిన ఓట్లతోనే అప్పట్లో బొజ్జల గోపాల కృష్ణారెడ్డి గెలుపొందారు. ప్రస్తుతం ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నప్పటికీ ఈ మండలాల్లో టీడీపీ వెనుకబడి ఉందని సర్వే బృందం తేల్చిందట. పైగా ప్రస్తుతం టీడీపీ ఇన్ చార్జి శ్రీకాళహస్తి మండలానికి చెందినా వైసీపీ కంటే టీడీపీ వెనుకబడి ఉందని తేల్చినట్లు సమాచారం. అయితే మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు సొంత మండలం తొట్టంబేడులో టీడీపీ ముందుందని సర్వే బృందం చెప్పిందని తెలిసింది. దీంతో పాటు శ్రీకాళహస్తి పట్టణంలో వైసీపీతో పోటాపోటీగా టీడీపీ ఉన్నట్లు బృందం సభ్యులు చెప్పినట్లు తెలిసింది. మరొక మాజీ ఎమ్మెల్యే మునిరామయ్య టీడీపీలోనికి వచ్చిన తర్వాత ఆయన సామాజిక వర్గం వన్నెరెడ్లు కొంత టీడీపీ వైపు మొగ్గు చూపుతున్న దశలో శ్రీకాళహస్తిలో చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఆయనను పక్కన బెట్టడం కనీసం ప్రసంగంలో ఆయన పేరు ప్రస్తావన చేయక పోవడంతో ఆ సామాజిక వర్గం రగిలిపోతోంది. ఈ అంశంలో మునిరామయ్య మౌనంగా ఉన్నారు. చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీనాయుడు, మునిరామయ్యకు జరిగిన అవమానం టీడీపీ మెడకు ఉచ్చుగా ఉండబోతోంది. ఈ అంశాలు సర్వే బృందం టీడీపీ అధ్యక్షునికి నివేదించినట్లు తెలిసింది. ఇదంతా పరిశీలిస్తే అధిష్టానం ఆదేశం మేరకే శ్రీకాళహస్తి నియోజకవర్గ ముఖ్యులకు సర్వే బృందం షాక్ ఇచ్చిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి టీడీపీలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఉడతావారిపాళేంలో టీడీపీ మహాశక్తి

విశాలాంధ్ర-చిల్లకూరు: భవిష్యత్తు కు గ్యారెంటీ ప్రచారకార్యక్రమంలో బాగంగా ఉడతావారిపాళేం గ్రామం లో గురువారం మహాశక్తి పేరుతో మహిళలకోసం రూపొం దించిన పథకాల కరపత్రాలను రాష్ట్ర మహి ళా కార్యదర్శి గుండాల లీలావతి ఆధ్వర్యంలో ఇంటింటికీ పంచారు. మద్దతు తెలుపుతూ ఇచ్చిన పసుపు దారాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు గుండా ల భారతి , దాసరి శైలజ , నేలటూరు సుప్రజ , సుబ్బరత్నమ్మ, కీర్తి పాటి సుధ , తాటిపర్తి రేవతి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిని నెంబర్ వన్ సిటీ చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: దేశంలోని ఇతర నగరాల కన్నా సుందరంగా ఆదర్శ వంతమైన పారిశుధ్య నగరంలో తిరుపతి నగరాన్ని నెంబర్ వన్ గా చేయడమే తన, తన కుమారుడు భూమన అభినయ రెడ్డిల జీవిత లక్ష్యమని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరణాకరరెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కొత్తగా కొనుగోలు చేసిన 12 చెత్త తరలించే ట్రాక్టర్లను గురువారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష యాదవ్, కమిషనర్ హరిత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరం పెద్ద ఎత్తున విస్తీర్ణం అవుతున్నదని, నగరంలో నివాసం వుండాలనే ప్రజల సంఖ్య రోజు రోజుకి పెరుగుతున్నదని, దానికి అనుగుణంగా తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ తగిన చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆధం రాధాకృష్ణ రెడ్డి, బోకం అనీల్ కుమార్, తిరుపతి మునిరామిరెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వ విజేతలు ఇస్రో శాస్త్రవేత్తలు: ఆర్‌పీఎస్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: చంద్రయాన్-3 ప్రయోగ విజయవంతంలో అహర్నిశలు కృషిచేసిన ఇస్రో శాస్త్రవేత్తలు విశ్వ విజేతలుగా నిలిచారని రాయలసీమ పోరాట సమితి (ఆర్‌పీఎస్) కన్వీనర్ పి.నవీన్ కుమార్ రెడ్డి ప్రశంసించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇస్రో శాస్త్రవేత్తల నిరంతర కృషికి యావత్ భారతావని రుణపడి ఉంటుందన్నారు. ఇస్రో శాస్త్రవేత్తల నిరంతర కృషితో జాబిల్లిని ముద్దాడిన మువ్వన్నెల జాతీయ జెండాకు వందనం, అభినం దనలు తెలుపుతున్నానని నవీన్ పేర్కొన్నారు.

భూ కజ్జాల కోరల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థలం

విశాలాంధ్ర - నారాయణవనం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య శాఖ కేంద్రానికి మాజీ సర్పంచ్ కొండయ్య. ఆరోగ్య ఉప కేంద్రం కోసం నాలుగు సెంట్లు స్థలాన్ని రాష్ట్ర గవర్నర్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ స్థలాన్ని తహశీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న ఓ తలారి కబ్జా చేశారు. వివరాలకు వస్తే మేజర్ పంచాయతీ నారాయణ వనంలో దామరగుంట వీధిలో దాతలు ఇచ్చిన స్థలాన్ని ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ గా ప్రజలకు ఏర్పాటు చేసింది. రోగులకు చికిత్స అందిస్తున్నారు. ఆ భవనం పాడైందని ఆరోగ్య కేంద్రం ఆ స్థలం పక్కనే అద్దెకి ఒక రూము తీసి నెలకు వెయ్యి రూపాయలు బాడుగ ఇస్తూ రోగులకు చికిత్సలు అందిస్తున్నారు. లక్షలు విలువ చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థలాన్ని తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ వ్యక్తి కబ్జా చేశారు. వీరిపై ప్రాథమిక ఆరోగ్య శాఖ డాక్టర్ దర్శిత్ ఆ కబ్జాదారుని ఆపి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కబ్జాదారులకే ధారదర్తం చేశారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రీ సర్వే అనే పేరుతో మండలాల్లో మూడు పూలు ఆరు కాయలుగా సాగిస్తున్నారని, కాని భూకబ్జా దారులకు అండగా నిలబడి వారికీ అనుమతులు ఇవ్వడం అధికారుల్లో ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

చంద్రయాన్-3 విజయంపై సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చంద్ర యాన్ -3 ప్రయోగం విజయ వం తం కావ డంతో గురువారం శ్రీకాళహస్తి పట్టణం లోని సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరం సంస్థ కార్యాలయంలో సంబరాలు చేసు కున్నా రు. ఇందులో భాగంగా కార్యక్ర మంలో పాల్గొన్న వారికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయం భారతీయులకే గర్వకారణమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు తమ అసమాన ప్రతిభతో ఈ విజయం సాధించారన్నారు. యువత ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుందు మరిన్ని విజయాల్ని నమోదు చేయాలని ఆయన కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో కుసుమ గణేష్, సంగీత, లక్ష్మి, సిరాజ్ భాషా, సుబ్రహ్మణ్యం, దుర్గ పాల్గొన్నారు.

సీఐకి ఎంపీపీ అభినందనలు

విశాలాంధ్ర - వరదయ్య పాలెం : ఉత్తమ సేవలకు ప్రశంసా పురస్కారం అందుకున్న ఎస్సై నాగార్జునరెడ్డి ని సన్మానించి సీఐ శివకుమార్ రెడ్డి ని కలిసి అభినందించిన ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డి, స్థానిక నాయకులు ఇటీవల తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా కేసుల దర్యాప్తులో పురోగతి ప్రతిభ చాటి ప్రశంసా పురస్కారం అందుకున్న వరదయ్యపాలెం ఎస్సై నాగార్జున రెడ్డిని ఎంపీపీ (భర్త,) దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, బీఎన్ కండ్రిగ మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మెన్ సుబ్రమణ్యంరెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రత్యేకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినం దనలతో శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయికి చేరి ప్రజా సేవలో మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఎయిడ్స్, హెచ్ఐవిపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యూత్ ఫెస్ట్ కార్యక్రమాలలో భాగంగా కళాశాల లోని "రెడ్ రిబ్బన్ క్లబ్" ఆధ్వర్యంలో వి ద్యార్థి నులకు ఎయి డ్స్, హెచ్.ఐ. వి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. యు వత లో ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు కళాశాల విద్యార్థి నులు మారథాన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రాజశేఖర్ ప్రారంభించారు. విద్యార్థినులకు ఎయిడ్స్, హెచ్.ఐ.వి పట్ల అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దీనదయాళ్, నరసింహా రావు, రెడ్ రిబ్బన్ క్లబ్ కో- ఆర్డినేటర్ టి.శైలజ, డాక్టర్ నీరజ, డాక్టర్ మాలతి, జమీల, పద్మప్రియ, సుమతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్యం అందించడమే ధ్యేయం

- 27వ వార్డ్ కౌన్సిలర్ బాసంతి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ పుత్తూరు మున్సిపాలిటీలోని రాచపాలెం ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాల నందు గురువారం ఉదయం 9:30 గంటల నుండి 1గంట వరకు "శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ టాటా ట్రస్ట్ " సంయుక్త వారిచే పుత్తూరు మున్సిపాలిటీ రాచపాలెం గ్రామ 27వ వార్డు కౌన్సిలర్ బాసంతి ఆధ్వర్యంలో నోటి క్యాన్సర్ సమస్యలపై రొమ్ము క్యాన్సర్ సమస్యలపై గర్భాశయ, ముఖద్వార, క్యాన్సర్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా స్థానికులకు ఉచితంగా బీపీ,షుగర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. సమస్యలతో ఎవరైనా గ్రామీణ ప్రజలుబాధ పడుతున్నట్లైతే, అలాంటి వారికి టాటా ట్రస్ట్" ఉచితంగా వైద్య సేవలను తిరుపతి జూ పార్క్ వద్ద ఉన్న "స్వీకార్ క్యాన్సర్ హాస్పిటల్" తో ప్రముఖ వైద్యులు చేత రాచపాలెం గ్రామంలో ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నామని ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ రెడ్డి కుమారి తెలియజేశారు ఈ సందర్భంగా స్థానిక రాచపాలెం గ్రామ 27 వ వార్డు కౌన్సిలర్ బాసంతి,దంత వైద్యురాలు అమరావతి మాట్లాడుతూ పుత్తూరు మున్సిపాలిటీలోని 27 వ వార్డు రాచపాలెం గ్రామంలో స్థానికంగా ఉన్న జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్యాన్సర్, పొగాకు గురించి అవగాహన సదస్సు జరిపారు అనంతరం రాచపాలెం గ్రామంలో సుమారుగా 100 మందికి ఉచ్చితంగా వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డెంటిస్ట్ డా.అమరావతి,స్టాఫ్ నర్స్ మెహతాజ్, డి.ఈ.ఓ. శివ,రమేష్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు కావాలి: తుడా చైర్మన్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: అర్హత ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షే మ పథకాలు ప్రతి ఒక్కరికీ అందు తున్నాయని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ఎంతో విశ్వాసంతో ఎన్నుకున్న ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంకల్పించారని, బాధ్యతగా స్వీకరించారని కొని యాడారు. గురువారం తిరుపతి రూరల్ పరిధిలోని పలు పంచాయతీలలో తుడా చైర్మన్, ఎంపీపీ మోహిత్ రెడ్డి పర్యటించారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురో గతిపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షిం చారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను ఏ మేరకు పరిష్కరించారని ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న వినతులను సత్వరం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఆయా పంచాయ తీలలో పలువురు పలు సమస్యలపై మోహిత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రామానుజ పల్లి, గొల్లపల్లి, పాతకాల్వ, సి.మల్లవరం, పుదిపట్ల, చెర్లోపల్లి, వెంకట పతి నగర్, పేరూరు, కుంట్ర పాకం, తనపల్లి, దుర్గ సముద్రం, కేసిపేట, చిగురువాడ, మల్లం గుంట, వేదాం త పురం, అవిలాల, గాంధీ పురం పంచాయ తీలలో పర్యటించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో, చంద్రగిరి నియోజక వర్గంలో పాలన కొనసాగుతోందన్నారు. రాజకీయా లకు, కులాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అంద జేసినట్లు తెలిపారు.విజన్ కలిగిన నాయ కుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొ న్నారు. తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగనున్న తనను అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించి ఆదరిస్తా రన్నారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన యుడిగా, చంద్రగిరి ప్రజల సంపూ ర్ణ సహకారం తనకుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ ప్రతినిధులు, అధికారులు పా ల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు ఐ.ప్రభాకర్ తండ్రి ఐ.కేశవులు రెడ్డి, తిరుపతి, తిరుపతి జిల్లా వారి సూచనలు మేరకు తెలియజేయడ మేమనగా నా కక్షిదారుల యొక్క దస్తావేజు నెంబర్లు: 1339/2019 తేది: 27.03.2019 దారపోయినదని సదరు పత్రము ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన చిరునామాకు 07 రోజులలోపు తెలియజేయగలరు.

SCHEDULE: Chittoor District - Sri Balaji Registration District - Tirupati Rural Sub-District - Tirupati Rural Mandal - Avilala Panchayath - Ward No.6, Dhanalakshmi Nagar Residential area - No.49, Avilala village accounts - Sy.No.96 - bounded on: East : Site of V.GouseBasha,West : 20 ft. wide road, North: Site of others, South: 20 ft. wide road. In between this measuring East to West 28 fts.or 8.540mts., North to South 45 fts.or 13.725 mts. Admeasuring 1260 Sq.fts. or 140 Sq.yards or 35 ankanams of site.

మావిళ్ళ హరీష్, అడ్వకేట్,
తిరుపతి, సెల్: 9949995779

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE, TIRUPATI
O.S.No. 154 of 2022

B.Somanadha Reddy ...Plaintiff
Vs
C.Balakrishna Reddy ...Defendant

SUIT SUMMONS TO DEFENDANT

C.Balakrishna Reddy
s/o C.Munaswamy Reddy
D.No.4-3-412/1, Giripuram
Tirupati town & Urban Mandal
Chittoor District.

Please take notice that the above suit filed by the plaintiff against you for recovery of money of suit pronote dt.11.09.2014 executed by you is posted to dt.14.09.2023 for your appearance. If you fail to appear before the above said Court either personally or through your Counsel on 14.09.2023 at about 10.30 a.m. and raise your objections if any, the matter will be decided exparte.

Hearing Date: 14.09.2023

Ch.KOTESWARA RAO
Advocate, Tirupati

ఇండియన్ సాల్యుబుల్ ఫర్టిలైజర్స్

డి.నెం. 3-24, శ్రీలేఖ నగర్,
తొండవాడ గ్రామం, చంద్రగిరి మండలం, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఆర్డర్ నంబర్ SMS JEA ప్రకారం MAA 16772 06 జూలై 2021 నాటి వ్యవసాయ శాఖ, భారత ప్రభుత్వం జారీ చేసింది. ఇండియన్ సాల్యుబుల్ ఫెర్టిలైజర్స్ 100% నీటిలో కరిగే మిక్చర్ల మిక్చర్‌లను ఈ క్రింది విధంగా ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్లు తెలియజేస్తుంది.

1) N:P:K - 19:19:19 2) N:P:K - 13:40:13
3) N:P:K - 20:20:20 4) N:P:K - 06:12:36
5) N:P:K - 15:15:15 6) N:P:K - 25:25:25

పై నోటిఫికేషన్ ప్రకారం మేము భారతదేశం ప్రభుత్వం యొక్క నిబంధనలు మరియు షరతులను అనుసరిస్తాము.

Email : amarnathreddy33@gmail.com
Phone: 9703514463

Hearing Date: 5/12/2023

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AND JMFC COURT AT ANEKAL
F.D.P. No. 01/ 2023
(Original Jurisdiction)

BETWEEN

1. **Sri. S.Giridhar Rao,** S/o.Sri.S.Eswar Rao, Aged about 46 years, No.12-339, Gangamma Temple Street, Proddatur, Kadapa District - 516360.
Now R/at No.12-339, Gangamma Temple Street, Proddatur, Kadapa District - 516360.
2. **Sri. S.Ashokkumar,** S/o.Sri.Ramachandra Rao, Aged about 43 years, R/at No.12/616, Kota Street, Proddatur-516360, Kadapa District, Andhra Pradesh State.
Now R/at No.12-338, Gangamma Temple Street, Proddatur, Kadapa District - 516360.

...Petitioners

AND

1. **Smt. Sarvade Aruna Kumari Bai,** W/o.late. Sr.SarvadeVenkataramana Rao, Aged about 49 years,
2. **Smt. Sarvade Chandrika Bai,** D/o. late.Sri. SarvadeVenkataramana Rao, Aged about 26 years,
3. **Sri. Sarvade Giridhar Rao,** S/o. late.Sri. SarvadeVenkataramana Rao, Aged about 24 years,

All are r/at No.3/243-1, Prakash Nagar, Y.M.R.Colony, Proddatur, Kadapa District, Andhra Pradesh-516360.

And also presently residing
R/at No.19-3-1 D3/E21, Postal Colony, Arya Towers Tirupati (Urban) Tirupati, Chittor, Andhra Pradesh-517501. ...Respondents

SUMMONS TO RESPONDENT NO.1, 2 & 3

1. **Smt. Sarvade Aruna Kumari Bai,** W/o.late. Sr.SarvadeVenkataramana Rao, Aged about 49 years,
2. **Smt. Sarvade Chandrika Bai,** D/o. late.Sri. SarvadeVenkataramana Rao, Aged about 26 years,
3. **Sri. Sarvade Giridhar Rao,** S/o. late.Sri. SarvadeVenkataramana Rao, Aged about 24 years,

All are r/at No.3/243-1, Prakash Nagar, Y.M.R.Colony, Proddatur, Kadapa District, Andhra Pradesh-516360.

And also presently residing
R/at No.19-3-1 D3/E21, Postal Colony Arya Towers Tirupati (Urban) Tirupati, Chittor, Andhra Pradesh-517501.

Whereas the Petitioners instituted a suit against you in FDP No.1/2023 before the Hon'ble Senior Civil Judge and JMFC Court at Anekal. Wherein you have been arrayed as Respondents No.1,2 and 3. Hence you are hereby summoned to appear before this Hon'ble SENIOR CIVIL JUDGE AND JMFC COURT AT ANEKAL, in FDP No.1/2023 in person or by a pleader duly instructed by you, **on 5/12/23 at 11:00 AM** along with your objections if any. Take notice that in default of your appearance on that day before mentioned, the suit will be heard and determined in your absence.

SCHEDULE PROPERTY

All that piece and parcel of converted residential site bearing **No.12** in K Block of Sivapriya Gardens in Sy.No.29/P of **Marsur Village, Kasaba Hobli, Anekal Taluk, Bengaluru Urban District,** a layout approved by the Bengaluru Metropolitan Region Development Authority (BMRDA) vide No.BMRDA/LAO/034/2003-04 dated: 20/12/2003, of Marsur Panchayath VP Khatha No.802, measuring East to West: 60-0 feet and North to South : 40-0 feet and totally measuring 2400 Sq.ft., and bounded on the **East by Site No. 27 & 28 In K Block, West by: Road, North by: Site No.13 in K Block and South by : Site No.11 in K Block.**

Given under my hand And Seal of the court that this **22nd day of August 2023.**

By Order of court
Chief Ministerial Officer
Senior Civil Judge & JMFC Court Anekal

Advocate for Petitioners
Dileep.N Advocate,
No.114, 9th Cross, 5th Main,
Hanumanthanagar, Bengaluru-560019.